జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
గురువారం 9, జనవరి 2025 పేజీలు 9

## హామీలు ఇచ్చి అమలు మరిచిన కాంగ్రెస్



2లో..

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం



**హనుమకొండ జిల్లా ప్రతినిధి:** జనవరి 08, ప్రజా జ్యోతి: రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిని బుధవారం ఉదయం ప్రజా భవన్ లో మంత్రులు సీతక్క, కొండ సురేఖలతో కలిసి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

2 లో..

**స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి**
**త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం**
**జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్**





## ప్రభుత్వ పాఠశాలల్లో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ

హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 08, ప్రజా జ్యోతి. ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకుగాను ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక సౌకర్యాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య తెలిపారు. బుధవారం హనుమకొండ ప్రభుత్వ బాలిక ఉన్నత లష్కర్ బజార్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మౌలిక సదుపాయాలను ఆమె పరిశీలించారు. కిచెన్ షెడ్, త్రాగునీరు, టాయిలెట్స్ పరిశుభ్రతను ఆమె స్వయంగా తనిఖీ చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజన వసతి మరియు సరిపడు భోజనం అందించడం జరుగుతుందా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమను అడిగి తెలుసుకున్నారు.

6లో..

## నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారాన్ని అందించాలి

– జిల్లా కలెక్టర్ డా. సత్య శారద

వరంగల్ సిటీ, జనవరి 8(ప్రజాజ్యోతి): గురుకులంలో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.



8లో..

# హామీలు ఇచ్చి అమలు మరిచిన కాంగ్రెస్



**ప్రభుత్వంపై ప్రజలు అసంతృప్తి**

**మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 08, ప్రజా జ్యోతి.**

బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం రోజున సంకాంత్రి పండగను పురస్కరించుకొని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ముగ్గుల పోటీలను నిర్వహించారు.యువత పతంగులను ఎగరవేశారు.కాగా కాంగ్రెస్ పార్టీ తీరుకు నిరసనగా బెలూన్లను ఎగరవేసి పార్టీ శ్రేణులు. అనంతరం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ హామీలు ఇచ్చి అమలు మరిచిన కాంగ్రెస్ పార్టీ అని ఎద్దేవ చేశారు.6 గ్యారంటీలు గయబ్ అయ్యాయని, 420 హామీలు వట్టి మాటలే అని రుజువైంది. కేసీఆర్ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు.

**కాంగ్రెస్ ఏడాది పాలనలో విధ్వంసం, పోలీసుల పాలన సాగుతోంది...**

ప్రజా పాలన కాదు ప్రతీకార పాలన నడుస్తోంది.మహిళలు ఉద్యమ భాగంలో ముందు భాగంలో నిలిచారు. ఉద్యమానికి అండగా ఉన్న మహిళల అభివృద్ధి అనేక సంక్షేమ కార్యక్రమాలను కేసీఆర్ అమలు చేశారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఒంటరి మహిళలకు పెన్షన్, వితంతువులకు పెన్షన్లు, వడ్డీ లేని రుణాలు, కేసీఆర్ కిట్, న్యూట్రీషియన్ కిట్స్, 104 వాహన సౌకర్యం, బీడీ కార్మికులకు పెన్షన్ సహా పదుల సంఖ్యలో మహిళల కోసం పతకాలు నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిందని గుర్తు చేశారు.

**వినూత్న నిరసనలు..** బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లాలో నిర్వహించిన సంకాంత్రి సంబరాల్లో ముగ్గుల పోటీ, పతంగుల ఎగరవేత, బెలూన్ల ఎగరవేత



కార్యక్రమాలను నిర్వహించారు. అయితే గులాబీ శ్రేణులు పోటీల్లో వినూత్న శైలిని కనబరిచారు. మహిళలు ముగ్గులు వేశారు. అయితే ముగ్గులతో పాటు మహిళలకు ఇచ్చిన హామీలేవని, అమలు ఎప్పుడని ప్రశ్నించారు, తులం బంగారం, స్కూటీలు, 2500 ఎప్పుడిస్తారని ముగ్గులు వేసి మరీ ప్రశ్నించారు. రైతుల రైతుబంధు, రుణమాఫీపై కాంగ్రెస్ దోకాను ఎండగట్టారు, యువత మా ఉద్యోగాలేవని రాసి మరి నిరసన తెలిపాయి.

**ఫార్ములా ఈ రేస్..** భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ నగర ప్రతిష్టను పెంచారు. హైదరాబాద్ నగరాన్ని విశ్వ నగరం చేయడంలో భాగంగా ఐటీ రంగాన్ని కొత్త పుంతలు తొక్కించారు. ప్రపంచాన్ని హైదరాబాద్ వైపు చూసేలా చేశారు. అన్ని రంగాల్లో హైదరాబాద్ నగరాన్ని ముందు వరుసలో ఉంచారు. హైదరాబాద్ కీర్తిని పెంచే ప్రయత్నంలో ఫార్ములా ఈ రేస్‌ను తెలంగాణ ప్రభుత్వం తరపున నిర్వహించారు. ఈ రేస్ ద్వారా హైదరాబాద్ కు 700 కోట్ల లబ్ధి చేకూరింది. ప్రభుత్వ అకౌంట్ నుంచి నిర్వహణ సంస్థకు నగదు పంపిణీలో ఎక్కడా కేటీఆర్ గారి జోక్యం లేనప్పుడు అవినీతి ఎలా అవుతుంది, ఇది కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రపూరిత కేసు మాత్రమే, ప్రశ్నిస్తున్నందుకే కేటీఆర్ గారిపై కేసులు పెడుతున్నారు. గతంలో పలు అంశాల్లో కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తామని అంటూ ప్రభుత్వంలోని మంత్రులు అనడం వారి కుట్రలకు నిదర్శనం. ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టినా పోరాటం ఆపం, కేటీఆర్ కి అండగా బీఆర్ఎస్ శ్రేణులు ఉద్యమిస్తారని హెచ్చరించారు.



## సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే రేవూరి

**పరకాల, జనవరి 08, ప్రజా జ్యోతి.**



పరకాల నియోజకవర్గం నడికూడ మండలం ముస్త్యాల పల్లి గ్రామంలోఎంపీ ల్యాడ్స్ నిధులు 6 లక్షల రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శంఖుస్థాపన చేశారు. అనంతరం హజ్రత్ సయ్యద్ మదార్ షావలి రైమతుల్లా అలైహి దర్గా షరీఫ్ ఉర్సు ఉత్సవాల్లో ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు. దర్గా అభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేస్తానని, వసతి గృహాల షెడ్డు ఏర్పాటుకు చేయాటకు సహకరిస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మతసామరస్యాన్ని కాపాడుతూ అందరికీ సమాన న్యాయం అందేలా చూస్తుందని అన్నారు. పరకాల నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అల్లాను ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నాం. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించండి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లు లో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్ కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు. చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాట్ల ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుంది.. ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని.. కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు. అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచించారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుంది. చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుంది ... భూమి లభ్యత ఎక్కువగా ఉంటుంది ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టల తో విస్తరించిన



భూములు అత్యధికంగా ఉన్నాయి వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు. ప్రధానమంత్రి పీఎం కుసుం పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడింది. ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తెలంగాణ రెడ్ కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడం మే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. సమావేశంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్, సర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్, జిల్లా కలెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య మాట్లాడుతూ జిల్లాకు కేటాయించిన 150 ఎకరాలలో ఇప్పటివరకు 75 ఎకరాలు గుర్తించి సంయుక్త తనిఖీ చేయడం జరిగిందని దీనికి సంబంధించి వాటిని గుర్తించామని మిగిలిన 75 ఎకరాలు ఈనెల 22 తారీకు లోపు జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య, జిల్లా ఫారెస్ట్ అధికారి లావణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఎస్సీ ఎన్పీడీసీఎల్ వెంకటరమణ, డిఆర్డిఓ ఎం శ్రీను ఇతర ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దొంగల ముఠా అరెస్టు

**హసన్ పర్తి,జనవరి-08(ప్రజాజ్యోతి):**
తాళం వేసిన ఇండ్లను టార్గెట్ చేస్తూ దొంగతనాలకు పాల్పడుతున్న మహిళా దొంగల ముఠాను కాకతీయ యూనివర్సిటీ పోలీస్ లు బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్టు హన్మకొండ ఏసీపీ కొత్త దేవేందర్ రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళితే వరంగల్ శివనగర్ ప్రాంతానికి చెందిన కడమంచి లచ్చమ్మ ,తూర్పాటి రాజీ మేరీ,పర్వతం కనక లక్ష్మి అనే ముగ్గురు మహిళలు పాత ఇనుప సామాన్లు ఏరుకోవడం వీరి వృత్తి. నేరస్తులు కడమంచి లచ్చమ్మ అత్త కాగా, ఆమె ఇద్దరు కోడళ్ళు తూర్పాటి రాజీ మేరీ, పర్వతం కనకలక్ష్మి లు ఒక్క ముఠా గా ఏర్పడి విజయనగర్ కాలనీ, గోపాల్ పూర్, భీమారం ఏరియాలలో ఇనుప సామాన్లు ఏరుకుంటూ ఇంటికి తాళం వేసిన ఇళ్ళను గుర్తించి తాళాలు పగలగొట్టి బంగారు ఆభరణాలు నగదును దొంగతనాలు చేస్తున్నారు. నేరస్తురాలు కడమంచి లచ్చమ్మ తన ఇద్దరు కోడళ్ళతో ఇనుప సామాన్లు ఏరుకొని జీవనం సాగిస్తూ వచ్చే డబ్బులు తమ కుటుంబ పోషణకు, జల్సాలకు సరిపోకపోవడంతో సులభంగా డబ్బులు సంపాదించాలనే ఆశతో తన ఇద్దరు కోడల్లు అయిన తూర్పాటి రాజీ మేరీ ,పర్వతం కనకలక్ష్మి లతో కలిసి ప్లాను ప్రకారం ఒక్క ముఠాగా ఏర్పడి ఇంటికి తాళాలు వేసిన ఇళ్ళను గుర్తించి తాళాలు పగులగొట్టి తన ఇద్దరి కోడళ్ళను ఇంట్లోకి పంపించి కడమంచి లచ్చమ్మ కాపలాగా ఉంటూ దొంగతనాలు చేస్తూ దోచుకున్నా సొమ్ముతో జల్సాలు చేస్తూ జీవనం కొనసాగిస్తూ ఉంటారు. 2024 సంవత్సరం డిసెంబర్ 31న విజయ్ నగర్ కాలనీ లో సయ్యద్ ఆసిఫ్ అనే వ్యక్తి వారి కుటుంబ సభ్యులతో ఇంటికి తాళం వేసి వేరే ఊరికి వెళ్ళినప్పుడుపై నేరస్తులు ఆ ఇంటి తాళం పగులగొట్టి దొంగతనం చేసి 17 $\frac{1}{2}$ తులాలు ఆభరణాలు ఎత్తుకెళ్లినారు. ఇట్టి



సంఘటన జరిగిన వెంటనే కే యు సి ఇన్స్పెక్టర్ రవి కుమార్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ బాలాజీ వర ప్రసాద్ రెండు బృందాలుగా ఏర్పడి సీసీ టీవీ పుటేజీల ద్వారా, లోకల్ ఇంటలిజెన్స్ ద్వారా పై నేరస్తులను గుర్తించి భీమారం జంక్షన్ వద్ద అరెస్ట్ చేసి వారి వద్ద నుండి బంగారు హారం దీని బరువు 6 $\frac{1}{2}$ తులాలు, బంగారు చైను దీని బరువు 1 తులం, బంగారు నెక్లెస్ బరువు సుమారుగా 3 $\frac{1}{2}$ తులాలు, బంగారు గాజులు దీని బరువు 5 $\frac{1}{2}$ తులాలు,మూడు బంగారు రింగ్స్ బరువు 1 తులం మొత్తం బంగారం 17 $\frac{1}{2}$ తులాల ఇంటాక్ట్ ప్రాపర్టీ రికవరీ చేసినట్లు ఏసీపీ తెలిపారు. ఇట్టి కేసును తొందరగా చేధించిన కేయుసి ఇన్స్పెక్టర్ సుంకరి రవికుమార్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ బాలాజీ వర ప్రసాద్, ఎస్ఐ లు రవీందర్, శ్రీకాంత్, సల్మాన్ పాషాకే యు సి క్రైమ్ సిబ్బందినర్సింగ్ రావు, ఎండీ.ఎం .ఏ పాషా, రవి ప్రసాద్ రెడ్డి, జితేందర్, సీసీఎస్ సిబ్బంది అయిన ఎఎస్ఐ శివ కుమార్,హెడ్ కానిస్టేబుల్ నసీమ్, అహ్మద్, కానిస్టేబుల్ లు మధుకర్, చంద్రశేఖర్, రాములు, వెంకన్న లను హనుమకొండ ఏసీపీ అభినందించారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**– కేయూ సీఐ రవికుమార్**

**హసన్ పర్తి,జనవరి-08(ప్రజాజ్యోతి):**
సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని కాకతీయ యూనివర్సిటీ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుంకరి రవికుమార్ అన్నారు. బుధవారం హసన్ పర్తి మండలం భీమారంలోని గౌతమ్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల,అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేయూ సీఐ సుంకరి రవికుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు ఎలాంటి మోసాలకు పాల్పడుతున్నారో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రధానంగా ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్టు అంటూ మోసాలకు పాల్పడుతున్న తీరును సీఐ విద్యార్థులకు తెలియజేయడంతో పాటు పోలీసులు ఎప్పుడు డిజిటల్ అరెస్ట్ లు చేయరని,పోలీస్ యూనిఫారం ధరించి వీడియో కాల్ ద్వారా డిజిటల్ అరెస్టు చేస్తామని సైబర్ నేరగాళ్ళ



బెదిరింపులకు కంగారు పడవద్దని మీ తల్లిదండ్రులకు తెలియజేయాలని తెలిపారు.ఎవరైనా సైబర్ నేరగాళ్ళ చేతుల్లో మోసానికి గురైతే తక్షణమే100 కు ,లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేసి సమాచారం చేయడం ద్వారా పోగొట్టుకున్న సొమ్మును తిరిగి పొందేందుకు అవకాశం వుంటుందని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రవీందర్, పోలీస్ సిబ్బంది, ఆధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**అర్హులందరికీ సంక్షేమ పథకాలు**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జంగిటి విద్యానాథ్**

**బచ్చన్నపేట జనవరి 08 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్. అన్నారు.బుధవారం బచ్చన్నపేట మండల కేంద్రంలో ఆయన విలేకరులతో,మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి పేదవాడికి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందే విధంగా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నాడని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ప్రతి పేదవారికి న్యాయం జరుగుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తోందని,సమాజంలోని ప్రతి వర్గానికీ ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని చెప్పారు.కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు పేద కుటుంబాల్లో కూతుళ్ల పెళ్లిళ్ల కోసం ఆర్థిక సాయం అందించడం ద్వారా వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నాయని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించినవని, వీటిని ప్రతి అర్హుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.




# విద్యార్థులకు నూతన సాంకేతిక విద్య అవసరం

**ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక రెడ్డి**

**హసన్ పర్తి,జనవరి-08(ప్రజాజ్యోతి):** కిట్స్ వరంగల్ కేంద్రీయ గ్రంథాలయం వారు సీంలెస్ రీసెర్చ్ విత్ ఐ ఈ ఈ ఈ ఎక్స్ ఫ్లోర్ యాక్సెసింగ్ ది ఫ్యూచర్ ఆఫ్ టెక్నాలజీ అనే అంశంపై ఒకరోజు సదస్సు ను ఘనంగా నిర్వహించారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు నూతన సాంకేతిక అంశాలు, పరిశోధనలకు ఈ జర్నల్స్ కీలక పాత్ర పోషిస్తూ ఉన్నాయి. అని నేటి సదస్సు ముఖ్య వక్త, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ఐ ఈ ఈ ఈ ట్రైనింగ్ మేనేజర్ ఎం.ఎస్ శ్రీనివాస తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించిఎం.ఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో పరిశోధనలు, ప్రాజెక్టుల రూపకల్పన, లోతైన విషయపరిజ్ఞానం, ఉద్యోగ సాధనలో ఈ జర్నల్స్ తోడ్పడతాయని తెలిపారు. కళాశాల గ్రంథ పాలకుడు డాక్టర్ కే ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక అంశాలైన క్లౌడ్ కంప్యూటింగ్ ,మిషన్ లర్నింగ్, డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇట్లాగ్నెన్సి అంశాలు నేర్చుకోవడంలో ఈ జర్నల్స్ దోహదపడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ అకాడమిక్ ప్రొఫెసర్ వేణుమాధవ్ మరియు లైబ్రరీ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ బి. రమాదేవి, ఈ ఈ ఈ విభాగాధిపతి డాక్టర్ జి రాజేందర్ మరియు డాక్టర్ రాజశేఖర్ గ్రంథాలయ సిబ్బంది డాక్టర్ ఎం అరుణ్ కుమార్ పి సుమలత టి రాజు మరియు విద్యార్థులు కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ %ఽ% పిఆర్ఓ డాక్టర్ ప్రభాకర్ ఆచారి పాల్గొన్నారు.



# బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టీ ఆర్ ను కలసిన ముచ్చర్ల కార్పొరేటర్



**హసన్ పర్తి,జనవరి-08(ప్రజాజ్యోతి):** హైదరాబాద్ బంజారాహిల్స్ నందినగర్ లో ఎంఎల్ఏ బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారిని వారి నివాసం లో ఒకటో నెంబర్ డివిజన్ ముచ్చర్ల కార్పొరేటర్ వెంకటేశ్వర్లు కలిసి పూల మొక్క ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేటీఆర్ గారు ప్రజా సమస్యల పై నిరంతరం పోరాటం చేయాలని సామాన్యులకి అండగా ఉండాలని సూచించినట్టు వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ లో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కు కృషి చేయాలని కోరినట్టు తెలిపారు అలాగే కాంగ్రెస్ అరాచక పాలన ను ప్రజలు కోరుకోవడం లేదని అన్నారు. కేసీఆర్ గారు పదేండ్ల పాటు చేసిన సంక్షేమాన్ని గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు. పార్టీ కి అండగా ఉన్న వారికి భవిష్యత్ లో సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చినట్టు వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. తనతో పాటు చిర సుమన్, రవీందర్ , తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన నాగుర్ల...

**పరకాల , జనవరి 08, ప్రజా జ్యోతి.**



హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామానికి చెందిన కనుగుల సాంబయ్య తండ్రి కీ. శే. కనుగుల పెద్ద లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు. నాయకులు పాడి ప్రతాప్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ధర్మారావు, వరికేల కిషన్ రావు, నాగుర్ల సంతోష్, బాబురావు, తాళ్లపెల్లి రమేష్, బాబురావు, దేవేందర్, నాగరాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకొండ జాతరలో ముమ్మరంగా కరెంటు సేవలు

**భీమదేవరపల్లి జనవరి 8 ప్రజా జ్యోతి....** కొత్తకొండ జాతరలో కరెంటు సరఫరా అంతరాయం కలగకుండా కొత్తకొండ ఏ ఈ శిరీష్ కుమార్ నేతృత్వంలో కరెంటు డిపార్మెంట్ వాళ్లు అహర్నిశలు శ్రమిస్తున్నారు. జాతరకు వచ్చే భక్తులకు



విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా పోకుండా అవసరం ఉన్న చోట మిడిల్ పోల్స్ వేస్తూ, తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తీసివేశారు. గుడి చుట్టూ ఉన్న ట్రాన్స్ఫార్మర్లకుపాత ఫ్యూస్ వైర్ తీసివేసి కొత్త ఫ్యూస్ వైర్ లను వేశారు.. ఈ కార్యక్రమంలో కొత్తకొండ ఏఈ శిరీష్ కుమార్ , లైన్ ఇన్స్పెక్టర్లు సంపత్,దాసు, లైన్మెన్ వెంకట్ రెడ్డి,అసిస్టెంట్ లైన్మెన్లు రామకృష్ణ, అరవింద్,సంతోష్,దినేష్, రాజ్ కుమార్, నవీన్, సుధాకర్, ప్రశాంత్,సంపత్, సాంబయ్య,రాజిరెడ్డి అనిల్, అంజి పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం



- స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి
త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్

**వరంగల్ సిటీ, జనవరి 8(ప్రజాజ్యోతి):**

రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని, ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై బుధవారం ప్రజాభవన్ నుండి రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి, పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్, విద్యుత్ శాఖల సిఎండిలతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకుగాను అందివస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నాం. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించండి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లలో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుంది. ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు. అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా



భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచించారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుంది. చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుంది భూమి లభ్యత ఎక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టల తో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయి. వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు. ప్రధానమంత్రి పిఎం కుసుం పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడింది. ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. టి జి రెడ్కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంది... దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడం మే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. వరంగల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ జిల్లాలో మూడు ప్రాంతాల్లో 31 ఎకరాల స్థలాన్ని ఇప్పటికే గుర్తించామని, 55 ఎకరాల భూమి గుర్తించి సంయుక్త తనిఖీలు నిర్వహిస్తున్నామని, మిగిలిన లక్ష్యాన్ని ఈనెల 20 లోగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో డిఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్డీఓ కౌసల్య దేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఎస్ ఈ ఎన్పిడిసిఎల్ మధుసూదన్, డిటీడబ్ల్యూ ఓ సౌజన్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్

**రాయపర్తి, జనవరి 8, ప్రజా జ్యోతి:**

రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం రాయపర్తి మండలం బంధన్ పల్లి గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చుక్క రమేష్ తండ్రి చుక్క కుమార్ బుధ వారం అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి పూల మాల వేసి, నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక తాజా మాజీ సర్పంచ్ భూక్య దీప్ల నాయక్, పిఏసిఎస్ డైరెక్టర్ పూర్ణచందర్,గ్రామ పార్టీ ఇంచార్జి సంకినేని ఎల్లస్వామి గ్రామ పార్టీ నాయకులు పాలేపు శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ నాగేశ్వరావు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం చేసిన బిజెపి శ్రేణులు

**వరంగల్ సిటీ, జనవరి 8(ప్రజాజ్యోతి):**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంపై మంగళవారం జరిగిన దాడిని ఖండిస్తూ వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను బిజెపి శ్రేణులు బుధవారం దహనం చేశారు. బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ జిల్లా అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన కుర్చీని కాపాడుకోవడానికి భారతీయ జనతా పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలతో చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. భారతదేశంలో 20 కి పైగా రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉందని, మా పార్టీ సిద్ధాంతాల మేరకు ప్రతి ఒక్క కార్యకర్త నిబద్ధత తో వ్యవహరిస్తారన్నారు. బిజెపి కార్యకర్తలు తలుచుకుంటే దేశంలోని కాంగ్రెస్ రాష్ట్ర కార్యాలయాలను ధ్వంసం చేయడం పెద్ద విషయం కాదని అన్నారు. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడవద్దని కాంగ్రెస్ పార్టీని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్ జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, తాబేటి వెంకట్ గౌడ్, ఎరుకల రఘునాథ్ రెడ్డి, గడల కుమార్, జిల్లా కార్యదర్శి గోకే వెంకటేష్, పొట్టి శ్రీనివాస్ గుప్తా జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నే రవీందర్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైరి నాగరాజు, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోవింద్ సింగ్ మరియు బిజెపి సీనియర్ నాయకులు వివిధ మోర్చాల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్ఐసి ఏజెంట్ల ఎం.డి.ఆర్.టి సంకల్ప దీక్ష

**వరంగల్ సిటీ, జనవరి 8(ప్రజాజ్యోతి):**

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వరంగల్ టు బ్రాంచ్ ఏజెంట్లు బుధవారం భద్రకాళి దేవాలయంలో ఎం.డి.ఆర్.టీ సంకల్ప పూజ ఘనంగా నిర్వహించారు. లియాఫీ 1964 యూనియన్ అధ్యక్షుడు పబ్బ రాజ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బ్రాంచి సీనియర్ మేనేజర్ హనుమంతు, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ సుధాకర్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రసిద్ధ భద్రకాళి అమ్మవారి సన్నిధిలో ఎల్ఐసి ఏజెంట్ల వ్యాపార అభివృద్ధి కోసం సంకల్ప దీక్ష తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్.బి.ఎం హనుమంతు మాట్లాడుతూ అత్యంత ప్రజాదరణ కలిగిన ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎల్ఐసి ప్రజలకు ఎన్నో రకాల పాలసీలను అందిస్తుందని తెలిపారు. వీటిని ప్రజలకు వివరించి ఎక్కువ సంఖ్యలో కుటుంబాలకు భీమా పాలసీలు అందించి ఆర్థిక భరోసా ఇవ్వాలని ఏజెంట్లకు సూచించారు. తద్వారా ఏజెంట్లు సైతం అత్యధిక వ్యాపారం చేసి ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లియాఫీ 1964 యూనియన్ బ్రాంచి అధ్యక్షుడు పబ్బ రాజా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి తండ అశోక్, ముఖ్య సలహాదారులు రాజిరెడ్డి, నాయకులు శ్రీనివాస చారి, శ్రీనివాస్, రఘునారెడ్డి, తిరుపతి, శ్రీను, సురేందర్, ఇంద్రారెడ్డి, సంతోష్, సుధాకర్, రవిబాబు, ప్రభాకర్, సంపత్, కుమారస్వామి, ప్రతిమ, శ్రావణి, సునీత, సరిత మరియు సుమారు వంద మంది బీమా సలహాదారులు పాల్గొన్నారు.



# బీ.జే.వై.ఎం ఆధ్వర్యంలో సీ.ఎం దిష్టిబొమ్మ దగ్ధం

**బిజెపి రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ నాయకుల దాడికి నిరసనగా ధర్నా రాస్తారోకో దిష్టిబొమ్మ దగ్ధం**

**రాయపర్తి, జనవరి 8, ప్రజా జ్యోతి.**

రాయపర్తి మండల కేంద్రంలో భారతీయ జనతా యువ మోర్చా బి. జె .వై.ఎం.మండల అధ్యక్షులు మంచాల సుమన్ యాదవ్ ఆధ్వర్యంలో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై నిన్న బీ.జే.పీ రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ గుండాల దాడికి నిరసనగా బుధ వారం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. అనంతరం మీడియా మిత్రులతో మాట్లాడుతూ ఒక్కొక్క భారతీయ జనతా పార్టీ కార్యకర్త బీ.జే.వై.ఎం కార్యకర్త ఒక నిప్పుకణంతో సమానం మేము తలుచుకుంటే మీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు ఒక్కరు కూడా రోడ్డుమీద తిరగరు. అడుగడుగునా అడ్డుకుంటాము. మీ ప్రభుత్వ వైఫల్యాలను దాడులను దోపిడిని ప్రజల్లోకి తీసుకెళ్తాం భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు తలుచుకుంటే మీ కాంగ్రెస్ పార్టీ ఆఫీసుల పునాదులు కూడా మిగలవు అని హెచ్చరిస్తూ అధికారం ఉందని



అడ్డగోలుగా దాడులు చేస్తే చూస్తూ ఊరుకోమని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలోబీజేపీ రాష్ట్ర నాయకులు. కర్ర శ్రీనివాస్ రెడ్డి. బీజేపీ వరంగల్ జిల్లా ప్రచార కార్యదర్శి వడ్లకొండ రవి. బీజేపీ జిల్లా నాయకులు. గద్దం నరేందర్. బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్. ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు వాసు. మేరుగు శ్రీను. బీజేవైఎం మండలం కార్యదర్శి జక్కుల సందీప్. బీజేవైఎం నాయకులు. చిర నాగరాజు. భాస్కర్ అనిల్.రాకేష్. తదిరులు పాల్గొన్నారు

## నేడు డబ్ల్యూజెఐ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం





**భీమదేవరపల్లి, జనవరి 08 ప్రజా జ్యోతి...** వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా భీమదేవరపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ముస్తఫాపూర్ గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించనున్నట్లు మండల శాఖ అధ్యక్షులు కొండ్రాజు ప్రవీణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి ఉప్పుల సంపత్ కుమార్ లు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకి ఆధునాతనమైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో మెడికేవర్ హాస్పిటల్, రెడ్ క్రాస్ సొసైటీ, డబ్ల్యూజెఐ, శరత్ లేజర్ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ముస్తాఫాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో ఉదయం 6 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహిస్తున్నామన్నారు. మెగా వైద్య శిబిరంలో షుగర్ ,ఈసీజీ ,బీపీ ,టుడే ఎకో తదితర వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను అందించినట్లు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులతో పాటు అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొనున్నారు.

# హింసా రహిత సమాజం కోసం అందరి భాగస్వామ్యం అవసరం

**జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి క్షమ దేశ్ పాండే.**

**దామెర, జనవరి 08, ప్రజాజ్యోతి:** హింసా రహిత సమాజం కోసం అందరి భాగస్వామ్యం అవసరమని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి క్షమ దేశ్ పాండే అన్నారు. బుధవారం దామెర మండలం ఊరుగొండ గ్రామం లో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గ్రామ మహిళా సహాయత కమిటీ సభ్యులకు మహిళా రక్షణ చట్టాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా జిల్లా న్యాయ సేవ అధికార కార్యదర్శి క్షమా దేశ్ పాండే పాల్గొని మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణిస్తున్న ఆడపిల్లలకు సమాన అవకాశాలు తల్లితండ్రులు కల్పించటం లేదని అన్నారు, మహిళలపై అనేక రకాల ఆంక్షలు విధిస్తూ, మహిళలను వివక్ష కు గురిచేస్తున్నారని అన్నారు. పేదరికం, కట్టుబాట్లు మహిళాభివృద్ధి కి ఆటంకం కాకూడదని, ఉచిత విద్య, సదుపాయాలు, స్కాలర్ షిప్స్ మరెన్నో ప్రయోజనాలు, అవకాశాలు ఉన్నాయని అన్నారు. మహిళలు పై జరుగుతున్న హింసను వ్యతిరేకించాలని, సమస్య తో ఉన్న మహిళకు సహకారం అందించి, పరిష్కారానికి దోహద పడాలని అన్నారు. సర్వోదయ సంస్థ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్



మాట్లాడుతూ.. మహిళల సంక్షేమం సమాజ అభివృద్ధి కి కారణం అన్నారు. సంస్థ గ్రామ స్థాయి నుండి మహిళల సమస్యల పరిష్కారానికి 9 మంది సభ్యులతో సర్వో దయ మహిళా సహాయత కమిటీ లను ఏర్పాటు చేయడమైనదని అన్నారు. మహిళా సమస్యల కోసం వ్యవస్థలు అన్ని కలసి పని చెయ్యాలని సూచించారు. సఖి వన్ స్టాప్ సెంటర్ సెంటర్ అడ్మిన్ హైమావతి మాట్లాడుతూ సఖి కేంద్రం బాధిత మహిళ లకు అందించే సేవలను వివరించారు. ఈ కార్యక్రమం లో సంస్థ మేనేజర్ కవిరాజ్, ఇందిర, రవీందర్, సీసీ మాధవి, సఖి కేస్ వర్కర్ భారతి, మహిళలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో కోతుల బీభత్సం..

# వెంటపడి కరుస్తున్న వైనం

**దాడి చేసి తీవ్రంగా గాయపరుస్తున్న వైనం**

**పంటల ధ్వంసం.. బెంబేలెత్తుతున్న జనం**

**డోర్నకల్ జనవరి 8(ప్రజాజ్యోతి)...**

మహబూబాద్ జిల్లా డోర్నకల్ పట్టణ మండల పరిధిలోని గ్రామాల్లో కోతుల సంఖ్య రోజురోజుకూ విపరీతంగా పెరుగుతోంది. గుంపులుగా తిరుగుతూ జనంపై దాడి చేస్తున్నాయి.. ఏ పంటా చేతికొచ్చే పరిస్థితి లేదు. మండలంలోని అన్ని గ్రామాల్లోనూ కోతులు ప్రజలపై దాడి చేసి గాయపరుస్తూ హడలెత్తిస్తున్నాయి,ముల్కలపల్లి,తోడేళ్లగూడెం, వెన్నారం, ఉయ్యాలవడా, చప్టాతండా, అమ్మపాలెం, బంజారా, గొల్లచర్ల, సంకీస,రావిగూడెం, మలయకుంటా తండా,బొడ్రాయితండ, జోగ్య తండా, తెల్లబండతండా,ఫకీరా తండా,కన్నెగుండ్ల, దుబ్బతండా,గుర్రాల తుంటా తండా,బూరుగుపాడు, చిలుకోడు గ్రామాల్లో ప్రజలు కోతులు భయంతో వణికిపోతున్నారు. పిల్లలపై, వృద్ధులపై దాడి చేస్తూ గాయపరుస్తు న్నాయి. కోతుల దాడిలో గాయపడిన వారు టీకాలు తీసుకోవడానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. గ్రామాల్లో కిరాణ సామాన్లు ఉప్పు, పప్పు కొనుక్కోవడానికి వెళ్లాలన్నా భయపడుతూ వెళ్తున్నారు. అంతేకాకుండా పంటలను ధ్వంసం చేస్తుండటం వల్ల వేరుశనగ, పెసలు, కందులు, మొక్కజొన్న, జొన్న, బొబ్బర్లు, కూరగాయల తోటలు వేయడం లేదు. రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వరి పైరు పొట్టదశకు రాగానే కోతులు పొట్టలను కొరికేస్తున్నాయి. పంటలను రక్షించుకు నేందుకు ప్రయత్నం చేస్తున్న రైతులపైనా కోతులు దాడులు చేస్తున్నాయి. చివరికి ఇండ్లల్లో చొరబడి అన్నం, కూరలు తింటున్నాయని, వెళ్లగొట్టబోతే దాడి చేస్తున్నాయని పలువురు ఆందోళన చెందుతున్నారు. కోతుల నుంచి పంటలను, తమను కాపాడాలని ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.



# బత్తుల రాజు కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు తాళ్లూరు గంగాధర్

**డోర్నకల్ జనవరి 8(ప్రజాజ్యోతి)**

డోర్నకల్ మండలంలోని చిలుకోడు గ్రామానికి చెందిన మండల యూత్ అధ్యక్షులు బత్తుల రాజు నానమ్మ బత్తుల వీరమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో.అది తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తాళ్ళూరి గంగాధర్ వారి స్వగృహానికి చేరుకొని బత్తుల వీరమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు.సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ,స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ నాయకత్వంలో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లాలని, ఫిబ్రవరిలో రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని ఆయన తెలిపారు.తదనంతరం మండలంలోని దుబ్బతండ గ్రామానికి చెందిన బాదావత్ సక్రాం కు 41 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరైన చెక్కును తాళ్ళూరి గంగాధర్ చేతుల మీదిగా అందజేశారు. బాదావత్ కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలోఅనంతుల ఉపేందర్,మండ రామారావు,దబ్బా శ్రీనివాస్, జిల్లా సెక్రెటరీ అభి,మండల



ఉపాధ్యక్షుడు సపవత్ శ్రీధర్,గద్దం సంపత్,పందిరి ఉపేందర్, మిరియాల వీరన్న, రాగం లాజర్, అవనిగంటి రామస్వామి,అవనగంటి నగేష్,గంధసిరి శ్రీకాంత్,అవనగంటి సతీష్,బడుగుల రాజేష్,బత్తుల కోటేష్,గణేష్,గవిని ప్రభాకర్, పి రాములు, జర్పుల మాకుల్, ఇస్లావత్ వెంకన్న, అజ్మీర రాంలాల్, భూక్య రవి, బాదావత్ నరేష్,ధాన్య,సక్రాం,భూక్యా సురేష్,భానోత్ శంకర్,సాయి ఇస్లావత్ ప్రవీణ్,గూగులోత్ వెంకన్న,నజీర్, వంకాయలపాటి రామారావు, యడమకంటి రవి, బుల్లెట్ వెంకట్,వల్లెపు వీరన్న,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ

మొదటి పేజీ తరువాయి

మెనూ ప్రకారం విద్యార్థులకు భోజన వసతి మరియు సరిపడు భోజనం అందించడం జరుగుతుందా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో సౌకర్యాల కల్పనపై కలెక్టర్ విద్యార్థులతో స్వయంగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్, క్లాస్ రూమ్‌లను పరిశీలించి సిలబస్ ప్రకారంగా పాఠాలను పూర్తి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులు మెరుగైన విద్యను అభ్యసించేందుకుగాను ప్రణాళికతో కూడిన విద్యను అభ్యసించేందుకు విద్యార్థులకు తగు సూచనల చేయాలని ఆమె తెలిపారు. ప్రతి విద్యార్థి మంచి మార్కులు సాధించాలంటే ఉపాధ్యాయుల కృషి ఎంతైనా అవసరమని ఆమె తెలిపారు. అనంతరం పాఠశాలలో ప్రాంగణం ఇండోర్ సబ్ స్టేషన్ నిర్మాణానికి ఎన్పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ వెంకటరమణతో కలిసి స్థల పరిశీలన ఏర్పాటు గావించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, మండల విద్యాశాఖ అధికారి నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్ట్ కుటుంబానికి సీఐ పరామర్శ



**శాయంపేట జనవరి 8 ప్రజా జ్యోతి :** శాయంపేట గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ నవ తెలంగాణ రిపోర్టర్ బాల్నే తిలక్ బాబు ఇటీవల గుండెపోటుతో మరణించారు. బుధవారం పరకాల రూరల్ సిఐ రంజిత్ రావు, స్థానిక ఎస్సై పరమేష్, ట్రైని ఎస్సై, ఏ ఎస్ ఐ కుమారస్వామి,తిలక్ కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.

# అక్రమ డిప్యూటేషన్ ను రద్దుచేయాలి

**మంగపేట, జనవరి 08(ప్రజా జ్యోతి ):**

అఖినేపల్లిమల్లారం యంపియూపిఎస్ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి అఖినేపల్లిమల్లారం ప్రాథమికోన్నత పాఠశాల ముందు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ములుగు జిల్లా మంగపేట మండలం ఏజెన్సీ గ్రామం అఖినేపల్లిమల్లారం పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తూ డిప్యూటేషన్ పై వెళ్లిన, ఉపాధ్యాయులను తిరిగి పాఠశాలకు రప్పించాలని, వారి డిప్యుటేషన్ ను వెంటనే క్యాన్సల్ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు తమకు ఇష్టం వచ్చినట్టు డిప్యూటేషన్ పై వెళితే విద్యార్థులు తమ చదువును నష్టపోతున్నారని, పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర జరుగుతుందని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టారు.



# ప్రయాణికుల ప్రాంగణంలో నిరుపయోగంగా మరుగుదొడ్లు

**శాయంపేట జనవరి 8 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలోని ప్రయాణికుల ప్రాంగణంలో మరుగుదొడ్లు నిరుపయోగ కరంగా ఉన్నాయని, దళిత సంఘ మండల అధ్యక్షుడు మరపల్లి సుధాకర్ అన్నారు. బుధవారం ప్రయాణ ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదన చారి హయాంలో మంజూరైన ప్రయాణికుల ప్రాంగణంలోని మరుగుదొడ్లు చెత్తాచెదారంతో నిండిపోవడంతో ప్రయాణికులు మరుగుదొడ్లనే ఉపయోగించడం లేదని, ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా కూడా స్పందించకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తుందని తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు పనుల నిమిత్తం మండలంకి వచ్చినప్పుడు మరుగుదొడ్లు అందుబాటులో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తక్షణమే అధికారులు స్పందించి ప్రయాణికుల ప్రాంగణాన్ని వినియోగంలోకి తీసుకు రావాలని కోరారు.



# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా యూత్ అధ్యక్షుడిగా కొమ్ముల శివ



**శాయంపేట జనవరి 8 ప్రజా జ్యోతి :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హనుమకొండ జిల్లా యూత్ అధ్యక్షుడిగా కొమ్ముల శివ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టి యు ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా కో కన్వీనర్ పొడి శెట్టి గణేష్ ఆధ్వర్యంలో జరిగినటువంటి ఉద్యమకారుల సమావేశంలో టి యు ఎఫ్ చైర్మన్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు టి యు ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు నందగిరి రజనీకాంత్, టి యు ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సాంబారావు ఏకగ్రీవంగా నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొమ్ముల శివ మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన టి యు ఎఫ్ ఉద్యమకారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమకారుల కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిందో ఉద్యమకారులకు 250 గజాల ఇట్టి స్థలం మరియు ఇల్లు కట్టిస్తాం అనడం మరియు గౌరవ వేతనం 25000 జారండ్ తరహాలో సాధించే దిశగా కృషి చేస్తానని అన్నారు.

# ఇళ్ల సర్వే, నర్సరీ లను పరిశీలించిన జడ్పీ సీఈఓ



**శాయంపేట జనవరి 8 ప్రజా జ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే సకాలంలో పూర్తి చేయాలని హనుమకొండ జడ్పీ సీఈఓ విద్యాలత అధికారులకు సూచించారు. శనివారం మండలంలోని తహరాపూర్ గ్రామంలో సర్వే చేస్తున్న తీరును ఆమె పరిశీలించారు. స్వంత ఇంటి స్థలం ఉండి, ఇల్లు లేకుండా ఉన్న వారికి మొదటి ప్రాధాన్యతగా ఇండ్లు మంజూరి ఉంటుందని తెలిపారు. ఇంటి స్థలం లేని వారికి రెండవ దశ మంజూరి అవుతాయని ఆమె తెలిపారు. అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న నర్సరీని అంగన్వాడి సెంటర్, ప్రైమరీ స్కూల్లోని మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఫణి చంద్ర, ఎంపీఓ అనిత, పంచాయతీ కార్యదర్శి,గ్రామస్తులు పాల్గొన్నారు.



# జీరో టిల్లేజి పద్ధతిలో రబీ మొక్కజొన్నలో క్షేత్ర ప్రదర్శన

**– రైతులకు ట్రోసిడెర్మ విరిడిని సబ్సిడీపై పంపిణీ**

**– వెంకటాపూర్ మండల వ్యవసాయ అధికారిణి శైలజ**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నర్సాపూర్ క్లస్టర్ ఇంచెంచెరువుపల్లి గ్రామంలో జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా బుధవారం మండల వ్యవసాయ అధికారిణి శైలజ ఆధ్వర్యంలో జీరో టిల్లేజ్ పద్ధతిలో రబీ మొక్క జొన్నలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. వ్యవసాయ శాఖ ద్వారా ఇన్పుట్స్ రైతులకు ట్రోసిడెర్మ విరిడిని సబ్సిడీపై పంపిణీ చేశామని మండల వ్యవసాయ అధికారిణి శైలజ తెలిపారు. ఈ విధానంలో తక్కువ కూలీలు,తక్కువ ఖర్చుతో పైర్లు సాగు వల్ల రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గుతున్నాయి.జీరో టిల్లేజ్ వ్యవసాయం కాకుండా నేలను దున్ని,మెత్తటి దుక్కి తయారు చేసుకొని పైరు విత్తుకోవాలంటే సమయం వృధా అవుతుందని,కొన్ని సందర్భాల్లో పంట సాగు చేయలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు.ఈ క్రమంలోనే చాలా మంది రైతులు తక్కువ ఖర్చులో అనువుగా ఉన్న జీరో టిల్లేజ్ వ్యవసాయం వైపు మొగ్గు చూపాల్సిన అవసరం ఉందన్నారు.రబీ కాలంలో వరి సాగుకు సరిపడా నీరు అందుబాటులో లేకుంటే వరి మాగాణుల్లో మొక్కజొన్న సాగుచేస్తే అధిక దిగుబడితో పాటు,చీడపీడల సమస్య తక్కువగా ఉంటుందని,ఈ విధానంలో ఎకరానికి 8 కిలోల విత్తనం సరిపోతుందని తెలిపారు. వరసలకు మధ్య 60 సెం. మీ.మొక్కకి మొక్కకు మధ్య 20 సెం.మీ దూరంలో విత్తుకోవాలని,ఎకరానికి 80 నుండి 96 కిలోల నత్రజని, 32 కిలోల భాస్వరం,32 కిలోల పొటాష్ ఎరువులను వేసుకోవాలని సూచించారు. జీరో టిల్లేజీ విధానంలో మొక్కజొన్న సాగు చేయడం వల్ల పంటదారులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని, జీరో టిల్లేజీ విధానంలో మొక్కజొన్న సాగు చేయడం వల్ల,సాధారణ పంటసాగు విధానం కంటే 7 నుండి 8 శాతం ఎక్కువ దిగుబడి, పంటదారులకు 30 శాతం వరకు ఆదాయం పెరుగుతుందన్నారు.ఈ విధానంలో మొక్కజొన్న సాగు చేయడం వల్ల నీరు, ఎరువులు,వ్యవసాయ యంత్రీకరణకు కావాల్సిన యంత్రాలపై పెట్టే ఖర్చు తగ్గుతుందని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాస్, నరసింహ, లక్ష్మణ్, సరేష్,భరత్,రైతుసోదరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన గణపురం



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 08**

అయ్యప్ప నామస్మరణతో బుధవారం గణపురం మార్మోగిపోయింది అయ్యప్ప మాల ధారణ భక్తులు ఇరుముల్లు కట్టుకొని మకర జ్యోతి దర్శనానికి శబరిమల బయలుదేరి వెళ్లారు. ఉదయం శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో వరంగల్ కు చెందిన కరుణాకర్ గురు స్వామి చేతుల మీదుగా ఇరుముల్లు కట్టుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో గణపురం మండల కేంద్రానికి చెందిన మార్క భద్రక్క, రమేష్ గౌడ్ దంపతుల కుమారుడు మార్క సాయి గౌడ్ ఆధ్వర్యంలో మహా అన్నదానం భిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. భిక్ష కార్యక్రమం అనంతరం డీజే ఏర్పాటు చేసి కుటుంబ సభ్యులు వెంటరాగా ఇరుముల్లు నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా గ్రామ పొలిమేరల వరకు తరలి వెళ్లారు. శబరిమల వెళుతున్న 25 మంది అయ్యప్ప మాలధారణ భక్తులకు కుటుంబ సభ్యులు, బంధువులు ఈ సందర్భంగా ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు యామ సుధీర్, మామిండ్ల కృష్ణస్వామి గౌడ్ మామిండ్ల మోహన్ గౌడ్ గుర్రం తిరుపతి గౌడ్ స్వాములు ఆవుల కిరణ్ పటేల్ సూర్యదేవర కార్తిక్, మార్క సాయి గౌడ్, లావుడ్య వినోద్, తాళ్లపల్లి హర్షవర్ధన్ గౌడ్, తిప్పని కుశాల్ గౌడ్, చెలుమల్ల ప్రవీణ్, పబ్బ రాకేష్, దుర్గం రోహిత్ తదితరులు ఉన్నారు.

# అటవీశాఖా కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములను వెనక్కి తీసుకోవాలి

**ఆదివాసి సంఘాల ఏజేఏసి డిమాండ్**



**వెంకటాపురం,జనవరి 08 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం షెడ్యూల్ ప్రాంత భూములను రక్షించడంలో రెవిన్యూ శాఖలు పూర్తిగా విఫలం అయ్యాయని ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆరోపించింది. ప్రభుత్వ భూములన్నీ అటవీ శాఖా ఒక వైపు వలస గిరిజనేతరులు మరోవైపు ఆక్రమించు కుంటున్నారని పేర్కొన్నారు.ఏజేఏసి తరుపున ఎన్నో రోజులుగా రెవిన్యూ,అటవీ శాఖల జాయింట్ సర్వే నిర్వహించాలని కోరగా ఎట్టకేలకు బుధవారం తూతూ మంత్రంగా సర్వే నెంబర్ 27 లో సర్వే నిర్వహించారని ఆదివాసి నాయకులు ఉయిక.శంకర్,కొర్స.నర్సింహా మూర్తి, పూనెం.సాయి తెలిపారు.వందలాది ఎకరాల ప్రభుత్వ భూములను అటవీ శాఖా తమ ఇష్టాను సారంగా ఆక్రమించారని మండిపడ్డారు.వెంకటాపురం మండలానికి ఇంటిగ్రెటెడ్ పాఠశాల,గిరిజన గురుకులం,ప్రభుత్వ జూనియర్ కళాశాలలు వస్తే మండల కేంద్రంలో ఎక్కడ భూమి లేదని తహసీల్దార్ తెలిపారని అన్నారు.అక్రమంగా అటవీ శాఖా,వలస గిరిజనేతరుల కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ భూములు లేవని గిరిజన గురుకుల పాఠశాలను వాజేడు మండలానికి తరలించడం పైన ఏజేఏసి నాయకులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.గిరిజన ప్రాంతంలో గిరిజనుల విద్యాభివృద్ధి కోసం వచ్చిన గిరిజన గురుకులానికి స్థలం లేదనడం ఏమిటని తహసీల్దార్ ని ప్రశ్నించారు. గిరిజనులను విద్యకి దూరం చేసే కుట్ర జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అటవీశాఖా అధికారులు ప్రభుత్వ భూమిని కబ్జా చేసి మా భూమి అని బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.పార్ట్ ఏ,పార్ట్ బిలు ఉత్తరం వైపున్న రిజర్వుడ్ ఫారెస్ట్ అన్నారు.ఇది మాత్రమే గెజిట్ అయిందన్నారు.ఆ గెజిట్ రికార్డ్స్ తెచ్చి దక్షణం వైపున్న ప్రభుత్వ భూమికి సంబంధించింది అని అటవీ శాఖా అధికారులు బుక్కాయిస్తూ ఉన్నారని అన్నారు.షెడ్యూల్డ్ ప్రాంత చట్టాలకు విరుద్ధంగా 27 సర్వే నెంబర్ భూమిని కబ్జా చేసినట్టు తెలిపారు. విద్యాసంస్థల నిర్మాణానికి యాభై ఎకరాల ప్రభుత్వ భూమి 27 సర్వే నెంబర్ లో ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పెసా గ్రామసభ ఆమోదం లేకుండా ఎల్.టి.ఆర్ చట్టానికి వ్యతిరేఖంగా అటవీ శాఖా తీసుకున్న వందలాది ఎకరాల భూములను తక్షణమే వెనక్కి తీసుకొని రేపటి అవసరాలకు వినియోగించాలని ప్రభుత్వాన్ని కోరినారు. కొమరం భీమ్ కాలనీ ఆదివాసీల భూములను తీసుకోవాలని చూస్తే చూస్తూ ఊరుకో బోమని అన్నారు. జిఎస్పీ కార్యనిర్వాహన జిల్లా అధ్యక్షులు పూనెం.ప్రతాప్,ఏఎన్ఎస్ మండల ఉపాధ్యక్షులు కుంజ. మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## పవనిజం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**వరంగల్ సిటీ, జనవరి 8(ప్రజాజ్యోతి):** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ వరంగల్ జిల్లా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పవనిజం- 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ని ఘనంగా ఆవిష్కరించారు. పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ జిల్లా యూత్ ప్రెసిడెంట్ తాళ్ల పెల్లి అర్జున్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ముఖ్య అతిథులుగా మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ జె వెంకటరత్నం, వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ చేతుల మీదుగా క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అర్జున్ గౌడ్ మాట్లాడుతూ జనసేనా అధినేత పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు పోతుందని అన్నారు. అదేవిధంగా పవన్ కళ్యాణ్ సేవలను తెలంగాణ రాష్ట్రంలో కూడా అందించాలని అన్నారు. రాజకీయాల్లోనే కాకుండా సినిమా రంగంలోనూ ఉండి అభిమానులను అలరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుండెకారి రాజేశ్వరరావు, చాపర్తి రాజేష్, పృధ్వి, శ్రీకాంత్, రాయల్, తుషాల్ మరియు అధిక సంఖ్యలో పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**– చింత సమ్మయ్య దశదిన కర్మల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే**

**వాజేడు, జనవరి 08, ప్రజాజ్యోతి:** అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థికంగా నష్టపోయిన కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు బుధవారం వాజేడు మండలంలోని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. నలుగురు లబ్ధిదారులకు లక్ష 71 వేల రూపాయలు మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలుగా ఆదుకొని అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. అలాగే వాజేడు మండల పరిధిలోని పెనుగోలు గ్రామం గుట్టలపై నివసిస్తున్న 15 కుటుంబాల గిరిజనులను గుమ్మదొడ్డి గ్రామంలో కలిసి మాట్లాడారు వారి సమస్యలను ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు అడిగి తెలుసుకున్నారు. వారికి ఇందిరమ్మ ఇంటి సర్వే నిర్వహించి ఇల్లులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మండలంలోని లింగపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింత సమ్మయ్య దశదిన కర్మల కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబాన్ని ఓదార్చి మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ బాబు, సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాదరాజు, మాజీ జెడ్పిటిసి తల్లడి పుష్పలత, మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ, పిఏసిఎస్ ఉపాధ్యక్షుడు వత్సవాయి జగన్నాథరాజు, మాజీ మండల అధ్యక్షుడు సీతారామరాజు, చెన్నం ఎల్లయ్య, రాణి మేకల రాంబాబు, మైనార్టీ నాయకులు ఎస్కే ఖాజావలి, వాజేడు,వెంకటాపురం మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# ఖాళీల సీట్లకు భర్తీల ఆహ్వానం

**చిట్యాల( ప్రజా జ్యోతి ) జనవరి 8**

సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో బ్యాక్లాగ్ ( ఖాళీ సీట్లకు ) దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ బిక్షపతి తెలిపారు. దరఖాస్తుదారులు తేదీ 01/02 2025 వ తారీకు లోపు గా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుదానికి అవసరమయ్యే కులం సర్టిఫికెట్ నెంబర్, ఆదాయం సర్టిఫికెట్ నెంబర్, పాస్ ఫోటో ఇందుకు అవసరం ఉన్నట్లు వివరించారు ఐదవ తరగతి అలాగే బ్యాక్లాగ్ వేకెన్సీ కి సంబంధించిన అడ్మిషన్ల కొరకు తేదీ 23/02/2025 వ రోజున ఎంపిక చేసిన పరీక్ష కేంద్రాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు

## క్రికెట్ పోటీలకు గుడి వంశీధర్ రెడ్డి చేయూత



**లింగాల గణపురం, జనవరి, 08 (ప్రజాజ్యోతి):** మండలంలోని పటేల్ గూడెం గ్రామంలో యువజన సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పురస్కరించుకొని నిర్వహించే గ్రామ స్థాయి క్రికెట్ పోటీలకు యువత కు మండల మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు టోర్నమెంట్ నిర్వహణకు చేతగా10000 రూపాయల అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి క్రీడలను ప్రోత్సహిస్తేనే జిల్లా రాష్ట్ర స్థాయిలో రాణిస్తారని శారీరిక వ్యాయామం వల్ల అనారోగ్యాలకు తక్కువ గురవుతారని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కమిటీ మార్కెట్ వైస్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు కొల్లూరి శివకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నీలం మోహన్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ చౌదర్పల్లి విజయ భాస్కర్, గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ అధ్యక్షులు రాజి రెడ్డి, పెండ్లి అరవింద్, కద్దురి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న డీటికి సన్మానం



**వాజేడు, జనవరి 08 ప్రజాజ్యోతి:** వాజేడు తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ గా సంవత్సర కాలం నుండి విధులు నిర్వహించి ఏటూరునాగారం బదిలీపై వెళ్తున్న డీటి రాహుల్ చంద్ర వర్మను తహసిల్దార్ శ్రీనివాస్, సిబ్బంది బుధవారం సన్మానించారు. అతని సేవలను సిబ్బంది కొనియాడారు. ఆర్ఐ కుమారస్వామి, సిబ్బంది ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలి

**ఎమ్మార్పీఎస్ నాయకులు**

**మహాముత్తారం,జనవరి 8. ప్రజాజ్యోతి:** ఎస్సీ రిజర్వేషన్లు ఏ బి సి వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడంలో రోజులు గడుపుతు కాలయాపన చేస్తున్నాయని ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభుత్వాన్ని నిలదీశారు. ఫిబ్రవరి 7లోపు ఏ బి సి డి వర్గీకరణ చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలోని యామన్పల్లి కూడలిలో మంగళవారం రాత్రి ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్పీ మరియు అనుబంధ సంఘాలు రాష్ట్రనాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు మరియు కవులు కళాకారుల బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్లో జరగబోయే వెయ్యిగొంతులు లక్షడప్పుల మహా ప్రదర్శన సభకు ఇంటికి తాళాలు వేసి సంకకు డప్పు వేసుకోని అందరూ తరలిరావాలని ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్పి జిల్లా ఇంఛార్జ్ అంబాల చంద్రమౌళి అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు మరపాక లచ్చయ్య సీనియర్ నాయకులు బొల్లి బాపన్న ,గాజుల బిక్షపతి ,నోముల శ్రీను మండల అధ్యక్షుడు పంగ రాజయ్య ఎమ్మెస్పి మండల అధ్యక్షుడు పుల్యాల రాజయ్య ఎమ్మార్పీఎస్ మండల ప్రధానకార్యదర్శి పంగ చందు, ఎమ్మెస్పి మండల ప్రధాన కార్యదర్శి మంద శ్రీను,పంగ దేవేందర్ పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారాన్ని అందించాలి

**– జిల్లా కలెక్టర్ డా. సత్య శారద**

**వరంగల్ సిటీ, జనవరి 8(ప్రజాజ్యోతి):** గురుకులంలో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. వరంగల్ అబ్బని కుంట యాకుబ్ పుర లోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలను బుధవారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల గదులు, పరిసర ప్రాంతాలు, వంటగదులను, విరిగిన కిటికీలను పరిశీలించి అక్కడి అపరిశుభ్రమైన వాతావరణం చూసి అసహనం వ్యక్తం చేశారు. పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు రాంమోహన్ ఆదేశించారు. డైనింగ్ హాలు పరిశీలించి అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించి అనునిత్యం పర్యవేక్షించి పరిశుభ్రంగా ఉంచాలని, అదేవిధంగా కిచెన్ గార్డెన్ ప్లాన్ చేసినట్లయితే పౌష్టిక ఆహారాన్ని పిల్లలకు అందించిన వాళ్ళ వుతామని స్కూల్ యజమాన్యాన్ని ఆదేశించారు. పాఠశాల ఆవరణలో డ్రైనేజీకి మరమ్మతులు చేయించాలన్నారు. తాళం వేసి ఉన్న మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలన్నారు.



అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారికి ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని మెనూ ప్రకారం అందుతుందా లేదా అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. పదోతరగతి విద్యార్థులకు జీవన నైపుణ్యాలపై స్ఫూర్తి పాఠాలు బోధించారు. అనంతరం విద్యార్థులకు పరీక్షా కిట్లతో పాటు డిక్షనరీస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిబిసిడిఓ పుష్పలత, ట్రైబల్ వెల్ఫేర్ డెవలప్మెంట్ అధికారి సౌజన్య, వైస్ ప్రిన్సిపాల్ మధు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి

**వెంకటాపురం,జనవరి 08 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం భారత రాజ్యాంగ బద్దంగ 5,6వ షెడ్యూల్ ఆదివాసులకు కల్పించిన హక్కులను పాలక ప్రభుత్వాలు పటిష్టంగా అమలు చేయాలని టీబీఏఎస్ రాష్ట్ర అధ్యక్షులు పూనెం. రామచంద్రరావు డిమాండ్ చేశారు.బుధవారం మండల కేంద్రంలోని కాపెడు గ్రౌండ్ ప్రాంగణంలో తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం (టీ.బీ.ఎ.ఎస్)ఆధ్వర్యంలో ఆదివాసి హక్కులు, చట్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ముందుగా ఆదివాసి పోరాట యోధులకు చిత్రపటాలకు సంఘ నాయకులు, కుల పెద్దలు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూనెం.రామచంద్ర రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ..ప్రతి ఆదివాసి యువతీ,యువకులు ఆదివాసి సమాజంపై హక్కులు చట్టాల పైన పూర్తి అవగాహన కలిగి ఉండాలని,అలాగే పాలక ప్రభుత్వాలు ఆదివాసులకు చేసే మోసాన్ని తెలుసుకొని ఆదివాసి ప్రజలు చైతన్యవంతులు కావాలని అన్నారు.భారత రాజ్యాంగంలో ఆదివాసీలకు5,6 షెడ్యూల్లో కల్పించినటువంటి హక్కులను పాలక ప్రభుత్వాలు అమలు పరచకుండా పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నాయని ఆయన మండిపడినారు.ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి అధికారులు ఐటిడిఏ పిఓ జిల్లా కలెక్టర్ లు ఆదివాసి చట్టాలు పటిష్టంగా అమలు జరిగే విధంగా కృషి చేయాలని అన్నారు. 1/59,1 /70 ఎల్.టి.ఆర్ భూ బదలాయింపు చట్టాలు ఏజెన్సీ ప్రాంతంలో ఉల్లంఘన జరుగుతున్నదని అన్నారు.ఆదివాసీలు




గొరిల్లా లాంటి ఉద్యమ పోరాటాలు చేసి సాధించిన చట్టాలు ఉల్లంఘన జరుగుతుంటే ఆదివాసి ప్రజలు చైతన్యవంతులై వాటిని కాపాడుకోవాల్సినటువంటి అవసరం ఉందని హితవు పలికారు. ఈ సమావేశంలో పూనెం.మునేశ్వరరావు,ములుగు జిల్లా కన్వీనర్ చింత సోమరాజు,తుడుం దెబ్బ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు తాటి నరసింహారావు,సీనియర్ నాయకులు తాటి లక్ష్మణ్,మండల అధ్యక్షులు కోరం ప్రసాద్,మండల ప్రధాన కార్యదర్శి పూనెం నాగరాజ్,ఉపాధ్యక్షులు మడ్డ నర్సింలు,వాజేడు మండల అధ్యక్షులు మడకం గణేష్,ప్రధాన కార్యదర్శి కారం సందీప్,ఉపాధ్యక్షులు గుర్రం సాయి,మండల కార్యదర్శి పూణే ఉషారాణి,గుడ్డే స్వరూప,ఇరుప లక్ష్మి,వాసం రాధ,పూనెం సాయి,చరణ్,పవవన్ కుమార్,జజ్జరి మల్లయ్య,యాలం సుధాకర్,మడకం సమ్మయ్య,పోడం రాజేష్,మండల కార్యదర్శి వాసం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 12న ఐద్వా, డివైఎఫ్ఐ ల అధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**గార్ల, జనవరి 8(ప్రజా జ్యోతి)**

12వ తేదీన సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఐద్వా, డివైఎఫ్ఐ ల ఆధ్వర్యంలో స్థానిక బస్ స్టేషను ప్రాంగణంలో ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు ఐద్వా మండల అధ్యక్ష, కార్యదర్శులు మల్లెల నాగమణి,అలవాల సత్యవతి లు పేర్కొన్నారు.స్థానిక మంగపతి రావు భవనంలో చింత మౌనిక అధ్యక్షతన బుధవారం ఏర్పాటు చేసిన ఐద్వా మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు.ఈ పోటీలలో గెలుపొందిన విజేత లకు ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులతో పాటు, కన్సోలేషన్ బహుమతులు అందజేస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో ఐద్వా నాయకులు కె.సుజాత, ఎస్. ఉమాదేవి,లక్ష్మీ, టి.నాగమణి, పద్మ,కమల తదితరులు ఉన్నారు.




## ఓసి –3 వోల్వో డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గా శ్రీరాముల రవి

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 08** గణపురం మండలంలోని సింగరేణి ఓపెన్ కాస్ట్–3 వోల్వో డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా శ్రీరాముల రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం వోల్వో డ్రైవర్స్ సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకోగా.. యూనియన్ సభ్యులుగా బాలకృష్ణ పటేల్,సురేందర్ ,అశోక్, కనకయ్య ,శంకర్, మొగిలి ,శశి సంపత్ ను ఎన్నుకున్నారు. సందర్భంగా అధ్యక్షుడు రవీందర్ మాట్లాడుతూ.. సింగరేణి ఓసి త్రీ లో పనిచేసే వోల్వో డ్రైవర్ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు

**రాయపర్తి, జనవరి 8, ప్రజా జ్యోతి.**

రాయపర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ జయ కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల నిఘా పర్యా వేక్షణలో ఉన్నందున ఇతరులు ఎవరైనా కళాశాల ప్రాంగణంలో మద్యపానం సేవించడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం చట్టరీత్యానిరంగా పర్యటిం చబడుతుందని అన్నారు. కావున గ్రామ ప్రజలు యువకులు విద్యాభిమానులు సహకరించాలని ఆమె కోరారు.

## ముచినిపర్తిలో గ్రామ కమిటీ ఎన్నిక



**చిట్యాల( ప్రజా జ్యోతి ) జనవరి 8,** మండలంలోని ముచినిపర్తి గ్రామంలో బుధవారం బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఇంగిలి నరసింహారావు ఉపాధ్యక్షులు కంకల రాయకమురు గోగుల రామ్ రెడ్డి దామెర సాంబయ్య కార్యదర్శి కొంకుల రవి కోశాధికారి అబ్బు సాంబ రెడ్డి సభ్యులు పేరు వాళ్ళ రాజేందర్ కొంకొండ శ్రీను దామెర రాయకుమురు అబ్బు తిరుపతిరెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో మాది జెడ్పిటిసి గొర్రె సాగర్ పిఏసిఎస్ చైర్మన్ క్రాంతి కుమార్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కర్కపల్లి బిసబ్బిడికుంట పనులను ప్రారంభించాలి

**– మాజీ సొసైటీ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి**



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 08** భూపాలపల్లి జిల్లాలో 2023 జులై నెలలో కురిసిన భారీ వర్షాలకు గణపురం మండలం కర్కపల్లిలో పూర్తిగా దెబ్బతిన్న సబ్బిడికుంట (ఉడుగుల కుంట) పనులను ప్రారంభించాలని గణపురం మాజీ సొసైటీ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సబ్బిడికుంట కొట్టుకపోయి 20 నెలలు అవుతోంది, గత ప్రభుత్వం ఎన్నికలకు ముందు నిధులు కేటాయించిన ఇప్పటివరకు వరకు మరమత్తులు చేయకపోవడం విడ్డురమని, రైతులపై ప్రభుత్వం ఇంత చిన్నచూపు సరికాదని, సుమారు 80 లక్షల రూపాయల నిధులతో టెండర్ అయినప్పటికి పనులు ప్రారంభించడంలో జాప్యం చేస్తున్నారని, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు, ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందించి వెంటనే పనులు ప్రారంభించాలని ఆయన అన్నారు. లేని పక్షంలో రైతుల పక్షాన ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

## టి ఎస్ యు టి ఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**చిట్యాల( ప్రజా జ్యోతి ) జనవరి 8,** టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ ను ఎం ఈ ఓ ఎం ఈ ఓ, టీఎస్ యుటిఎఫ్ సంఘ సభ్యులు ఉపాధ్యాయులు బుధవారం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. మండల అధ్యక్షులు పెద్ద పెల్లి యోగేంద్ర చారి ఈ సందర్భంగా ఉపాధ్యాయులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులతో పాటు స్థానికత కోల్పోయిన 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పాముకుంట్ల తిరుపతయ్య ప్రధాన కార్యదర్శి బందారి సదయ్య ఉపాధ్యక్షులు బోడ అనిల్ కుమార్ కోశాధికారి ఎస్ చిరంజీవి లు పాల్గొన్నారు



# తాటి చెట్లను నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**సర్వాయి పాపన్న మోకు దెబ్బ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్**

**టేకుమట్ల జనవరి 08 ప్రజాజ్యోతి న్యూస్**

మండలంలోని కుందనపల్లి గ్రామానికి చెందిన సుంకర పూర్ణచందర్ రావు భూమిలో ఉన్న 20 తాటి చెట్లు ఒడ్ల మీద ఉన్నాయి వ్యవసాయానికి,పంట గాని ఎలాంటి ఆటంకం లేకుండా చెట్లు ఉన్నాయి.అలాంటి చెట్లను సంఘం వాళ్లు పంచుకోవడం జరిగింది.చెట్లను కుల సంఘం పర్మిషన్ ఎక్సైజ్ పర్మిషన్,ఎలాంటి పర్మిషన్ లేకుండా తాటి చెట్లను పీకివేయడం జరిగింది గీత వృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న గౌడ కులస్తులు రోడ్డున పడడం జరిగింది. ఇలాంటి వారిని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్, కుందనపల్లి గౌడ సంఘం నాయకులు పొన్నం తిరుపతి గౌడ్,



దొమ్మటి కొమురయ్య గౌడ్,ముంజాల తిరుపతి గౌడ్,పొన్నం సాంబయ్య గౌడ్, దొమ్మట రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.

# ఎస్టియు క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎంఈఓ

**వాజేడు, జనవరి 08, ప్రజాజ్యోతి:**

ములుగు జిల్లా వాజేడు మండలకేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం నందు ఎస్టియు జిల్లా క్యాలెండర్ ను ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వర్లు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎస్టియు సంఘం ఉపాధ్యాయుల సమస్యల కోసం చేసిన కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గోవర్ధన్, చిచ్చడి గోవర్ధన్, వాజేడు మండల అధ్యక్షుడు పి.నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రవి చందర్, వెంకటాపురం సభ్యులు



రామారావు, రమణయ్య, మండల అసోసియేషన్ అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి, ఎమ్మార్సీ సిబ్బంది ఉన్నారు.

# దేవాలయాల అభివృద్ధి పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**పాలకుర్తి జనవరి 08( ప్రజా జ్యోతి )** భక్తుల సౌకర్యార్థం దేవాలయాల అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని వల్మిడి రామాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దేవాలయాల అభివృద్ధి పనులపై దేవాదాయ శాఖ, పర్యాటక శాఖ, ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ యశస్విని రెడ్డి మాట్లాడుతూ వల్మిడి సీతారామచంద్ర స్వామి ఆలయ అభివృద్ధి పనులపై శ్రద్ధ వహించాలని, స్మృతి వనం పనులకు టెండర్ లను నిర్వహించాలని, దేవరుప్పుల మండల లోని కడవెండి వానకొండయ్య గుట్ట జాతర, చెన్నూరు ఆలయాల అభివృద్ధి పనులకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా ప్రతిపాదనలు పంపించాలని, సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం, బమ్మెర పోతన అభివృద్ధి పనులను పూర్తిచేయాలని, దేవాదాయ శాఖ నుంచి దేవాలయాలకు వచ్చే నిధులను సరిగా ఆలయాల కార్యక్రమాలకు ఉపయోగించి, ధూప దీప నైవేద్యాలతో భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు తెలిపారు. దేవాలయాల, పర్యాటక శాఖ అధికారులు, అర్చకులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఆలయాల అభివృద్ధిలో మెరుగైన ఫలితాలు అందించేందుకు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. పారిశుద్ధ్య నిర్వహణలో



దేవాలయాల పరిసరాలను, ఆలయాలను ప్రతిరోజూ పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని దేవాలయాల అభివృద్ధికి ఆదాయ వనరులను పెంచేందుకు ప్రణాళికలు రూపొందించా మని, సోమేశ్వరాలయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, కంప్లయింట్ బాక్స్ ను ఏర్పాటు చేస్తామని, బమ్మెర పోతన అభివృద్ధి పనులకు యాక్షన్ ప్లాన్ ను తయారు చేస్తామని తెలిపారు. కళ్యాణ మండపం, డైనింగ్ హాల్, కాటేజ్ పనుల పురోగతిపై వేగం పెంచి, త్వరగా మిగిలిన పనులు పూర్తిచేయాలని, మండపం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని, ఆదాయ మార్గాలను పెంచేందుకు కళ్యాణ మండపాన్ని అన్ని వసతులతో సత్వరమే వాడుకలోకి తీసుకురావాలని అధికారులకు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీవో వెంకన్న, తహసీల్దార్ శ్రీనివాస్, దేవాదాయ, పర్యాటక, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు హనుమల్ల ఝాన్సీ రెడ్డి, రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి, బైరు భార్గవ్, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను అమలు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

**- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అలవాల సత్యవతి**

**గార్ల,జనవరి 8 (ప్రజా జ్యోతి)**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని నేడు గురువారం ఉదయం 11 గంటలకు స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అలవాల సత్యవతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ లు అమలు చేస్తామని హామీ ఇచ్చి, సంవత్సరం గడుస్తున్న ఇప్పటి వరకు అమలు చేయలేదని చెప్పారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఇంటింటి సర్వే నిర్వహించామని,ఈ సర్వే లో, అధిక శాతం గ్యాస్ సబ్సిడీ, విద్యుత్ సబ్సిడీ పడలేదని,రెండు లక్షల రూపాయల రుణాలు మాఫీ కాలేదని, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు లేవని తదితర ప్రధానమైన సమస్యలు సర్వే బృందం దృష్టికి తీసుకొచ్చి నట్లు చెప్పారు. సిపిఎం సర్వేలో ప్రజలు వెల్లడించిన సమస్యలతో పాటు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను, మండలంలోని పలు సమస్యలను పరిష్కరించాలని నేడు జరిగే ఆందోళనలో సిపిఎం శ్రేణులు, లబ్ధిదారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ధర్నాను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఓసి త్రీ లారీ ప్రమాదంలో గాయపడ్డ డ్రైవర్ మృతి

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 08**



గణపురం మండలంలోని కేటీకే ఓసీ త్రీ గనిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ లారీ డ్రైవర్ ఎండి అన్వర్ (42) హైదరాబాద్లో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారు జామున 2 గంటలకు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ నెల 2 రాత్రి 10 అనంతరం ఓసి -త్రీ ప్రాజెక్టులో మట్టిలోడు అన్ లోడ్ చేసి క్వారీలోకి వెళుతున్న లారీ టిప్పర్ పొగమంచు కారణంగా ముందు వెళ్తున్న వోల్వో టిప్పర్ ను వెనుక నుంచి బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో గణపురం మండల కేంద్రానికి చెందిన వోల్వో డ్రైవర్ ఎండి అన్వర్ పాషాకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ అతన్ని చికిత్స నిమిత్తం మొదట స్థానిక సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ కు తరలించారు. గత వారం రోజులుగా అన్వర్ చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారు జామున మృతి చెందాడు. మృతునికి భార్య, యాకూబి, కుమారులు ఆసిఫ్ రియాన్ లు ఉన్నారు. అన్వర్ మృతితో ఆ పేద కుటుంబం రోడ్డున పడింది. సింగరేణి సంస్థ తగిన ఆర్థిక సహాయం చేసి బాధిత కుటుంబానికి అదుకోవాలని గ్రామస్థులు, సహచర డ్రైవర్లు కోరుతున్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన సిఐ మహేందర్ రెడ్డి

**పాలకుర్తి జనవరి 08 ( ప్రజా జ్యోతి)** మండలం కేంద్రంలోని సుధా టెక్నో స్కూల్ విద్యార్థులకు బుధవారం సైబర్ నేరాలపై సిఐ మహేందర్ రెడ్డి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో సిఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల సైబర్ నేరాలు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సంబంధించిన, సైబర్ క్రైమ్ పై సదస్సుకు హాజరైన విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. గుడ్ టచ్,"బ్యాడ్ టచ్ , స్వీయ రక్షణ, బాల్య వివాహాలు, తెలియని వయసులో ప్రేమ, ఆకర్షణ, పరిచయాలు, ఆన్లైన్ వేధింపులు, ప్రేమ పేరుతో వలవేసి చేసే ఆర్థిక, శారీరక, మానసికంగా ఇబ్బందులు, మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, చట్టాలపై కూడా విద్యార్థిను లకు అవగాహన కలిగి ఉండాలని, సైబర్ నేరాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్ళ బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా ఉండగలమని, ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహన ఏర్పరచుకొని సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. సైబర్ నేరాల పై టోల్ ఫ్రీ నెంబర్ 1930 సంప్రదించాలన్నారు. విద్యార్థిని,విద్యార్థులంతా నిషేధిత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మద్యం సేవించే వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, సుధా పాఠశాల ప్రిన్సిపల్ రాపాక విజయ్ కుమార్, డైరెక్టర్ నీలిమ , పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయిని లు తదితరు లు పాల్గొన్నారు.

